## జాతకం

# మకర రాశి లక్షణాలు

వీరు గుండ్రని ముఖం కలిగి ఉంటారు. ముతక వెంట్రుకలు కలిగి ఉందురు. సన్నని బలహీనమైన దేహము కలిగి యుందురు. ఇతరుల ఆదరణను పొందే నేర్పు వీరికి ఉందును. అందుచే ఇతరుల వద్ద పలుకుబడి సంపాదించి దినదినాభివృద్ధి గాంచగలరు. తమ వ్యవహారములందుగాని, తాము చేయు వృత్తియందుగాని చక్కని చాతుర్యము కలిగి ప్రవర్తింతురు. ధన సంబంధ మైన విషయములందు మిక్కిలి జాగ్రత్త కలిగి యుందు రు. మితంగా వ్యయం చేయుచూ పనులు చక్కబెట్టుకొనుట వీరి స్వభావం. ప్రతిఫలం లేనిదే ఖర్చు పెట్టుట వీరికి బుధులు, అనుకూల ఫలితములనీయగలరు. గురు, చంద్ర, కుజులు దోషులగుట వలన మనస్సు చికాకుగా నుండును. వీరు తలచిన పనులను సాధించుటకై ఎంత కాలమైనను వేచియుండగలరు. సక్రమమైన మార్గంలో పనులు సాధించుటయందు వీరికి నమ్మకం తక్కువ. అందుచే ఏదో ఒక మార్గం ద్వారా పనిని సాధించుటకే ప్రయత్నింతురు. ఇతరులకు అమాయకులవలె కన్పింతురు. లోకవ్యవహారములలో సామర్థ్యం సులువుగా సంపాదింతురు. కోపగించినవారికి దూరంగా నుందురు. సంతోషపెట్టి దాస్యం గూడా చేయించుకొనగలరు. వీరికి సక్రమాదాయం పై నమ్మకం తక్కువ. సంభాషించునపుడు గంటలతరబడి మాటలాడగలరు. అతిబాల్యమున నరాల కు సంబంధించిన అనారోగ్యం కలుగవచ్చును. ఏ విషయ

గిట్టదు. కుటుంబ సభ్యులపై అనురాగం ఎక్కువగా కలిగి యుందురు. వీరికి కీళ్ళనొప్పులు, చర్మవ్యాధులు, అజీర్ణం మొదలగు సామాన్యమైన అనారోగ్యములు కలుగుటకు అవకాశం గలదు. వీరికి ప్రతి పనిలోను విఘ్నములు పొందుటకుగాని, ఆలస్యము గుటగాని జరుగును. వీరికి ఆలోచనాశక్తి అధికంగా ఉన్నందువలన ప్రతిపనిని కూలంకషంగా ఆలోచింపనిదే ఆరంభింపరు. కొన్ని పనులు ఆలోచన తోడనే సమయము మించిపోయినందువలన ఆరంభమే కావు. వీరి ఆలస్యం కొన్ని కొన్ని సందర్భాలలో ఆకస్మిక ప్రమాదాలను గూడ తెచ్చిపెట్టును. వినికిడి శక్తి వయస్సు మీరిన కొలది సన్నగిల్లును. పంటికి సంబంధించిన అనారోగ్యములకు అవకాశమున్నది. వీరికి శుక్ర, మందైననూ తమక్రింద పనిచేయువారి కడ నిర్మొహమాటంగా సూటిగా ప్రవర్తింతురు. వీరి జ్ఞాపకశక్తి ఎదుటి వారికి ప్రమాదకరం. మర్యాదలు, ఆచార వ్యవహారాలు యథావిధిగా కొనసాగవలెనని భావింతురు. ఇవ్వవలసిన వారికి కొంతబాకీ తొక్కిపెటిట యుంచినగాని మాటవిన రని వీరి అభిప్రాయం. కీడెంచి మేలెంచు స్వభావం. ఇతరులు తమకు అపకారం చేసినచో అది చాలాకాలం వరకు మరువలేరు. బంధుమిత్రులతో గూడా తనకు అనుకూలంగా ప్రవర్తించనిచో విడిపోవుదురు. వీరు ప్రయాణాలు అధికంగా చేయుదురు. 30-35 సంవత్సరాల నడుమ జల గండమునకు అవకాశమున్నది. జాగ్రత్త వహించ వలెను.

## సమస్యలు - సమాధానాలు

నాకు ఈమధ్యే కొడుకు పుట్టాడు. అందరూ మా బాబు పుట్టిన తిథి మంచిది కాదని నష్టజాతకుడని... వాడు తల్లి దగ్గర పెరిగితే మా అత్తగారింట్లో అందరికి కష్టాలేనని... నష్టజాతకుడని అంటున్నారు. ఇంకా నెల కూడా నిండని నా బిడ్డని అలా అంటుంటే తల్లిగా తట్టుకోలేకపోతున్నాను. దయ చేసి నా బిడ్డ పుట్టిన తిథి, నక్షత్రం, రాశి చెప్పండి ఏమైనా పరిహారాలుంటే తెలియజేయమని నా ప్రార్థన.

– రంజని, అమీర్‌పేట, హైదరాబాద్

మీ వేదన అర్థం అయింది. కానీ మీరు అసలు మీ అబ్బాయి ఎన్నో తారీఖున పుట్టాడో, ఏ సమయమో, సంవత్సరం వ్రాయలేదు. అవి వ్రాస్తే నేను మీరు కోరి నట్టు వివరాలు చెప్పగలను. ఇప్పటికైనా వ్రాయండి.

★★★

నేను 02.05.75 తేదీన పుట్టాను.

నాకు 05.05.2008 ఉదయం 11.33 ని॥లకు పెళ్లయింది. నేను లెక్చరర్‌గా పనిచేస్తున్నాను. కొందరు రౌడీలు వెంబడించడం వల్ల మావారు వెంటనే తాళి కట్టేశారు. అప్పటి నుంచి అన్నీ కష్టాలే మొన్నెన్ కొన్ని నిమిషాల ముందే అయ్యాను. ఏది చేసినా సక్సెస్ లేదు. డబ్బు, బంగారం పెట్టిన చోట ఉండటం లేదు, పోతోంది. మా వైవాహిక జీవితం బాగుండాలంటే ఎలాంటి పరిహారాలు తీసుకోవాలి. దయచేసి సూచించగలరు.

– విష్ణుప్రియ, కడప

మీది ఉత్తరాషాఢ నక్షత్రం 2వ పాదం, మీన లగ్నం. నడు స్తున్న దశ రాహువు/రవి. 2015 నుంచి బాగుంటుంది. 2008 నుంచి 2010 మే దాకా బాగాలేదు. అన్నీ ఇబ్బందులు నష్టాలు, ఏది చేసినా కలిసి రాదు.

పరిష్కారాలు...

1. ముత్యం కుడి చేతి ఉంగరం వ్రేలికి ధరించాలి (1 కేరట్ పైన ఎంతైనా సరే).
2. ఉత్తర ముఖ ద్వారం వదిలేయాలి.
3. 16 వారాల పాటు, ప్రతి బుధవారం రామాలయం సందర్శించాలి. ఇలా చేస్తే మీ వైవాహిక, వృత్తి, ధనం అన్నీ బాగుంటాయి.

★★★

నా పుట్టిన తేది 8.2.69, రాత్రి 7.15 ని॥. నేను 18 సం॥గా ఆర్థిక పరిస్థితి బాగోక ఇబ్బందిపడుతున్నాను. ఏ రాయి ధరించాలి.

– కనకప్రసాద్, నల్లగొండ

మీది స్వాతీ నక్షత్రం, ఏలిననాటి శని నడుస్తున్నది. దక్షిణ ద్వారం పనికిరాదు. కుడి చేతి చూపుడు వ్రేలికి పుష్యరాగం (1 కేరట్ పైన) ధరించండి.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..................................
పుట్టిన తేదీ : ..................................
పుట్టిన సమయం : ..............................
పుట్టిన ఊరు (మండలం) : ..................
ప్రశ్న : ..................................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22,
రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024
sunday@suryaa.com

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు,
ఫోన్: 8143383814.
www.padmajaastro.com

## రాశిఫలం

**02-06-2013 నుండి 08-6-2013**



**మేషం: అశ్వని, భరణి, కృత్తిక 1వ పాదం** (చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, అ)

ఉద్యోగం లభిస్తుంది. స్నేహితులతో విరోధాలు వస్తాయి. మీవద్ద నమ్మకంగా వుండి మీ రహస్యాలు ఇతరులకు చేరవేసే అవకాశం ఉన్నది. అపరిచితులను నమ్మి మోసపోయే అవకాశం ఉన్నది కావున జాగ్రత్తగా వుండాలి.



**వృషభం: కృత్తిక 2, 3, 5 పా॥ రోహిణి 4వ పా॥ మృగశిర 1, 2 పా॥** (ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వూ, వే, వో)

శత్రువులపై విజయం సాధిస్తారు. ప్రయత్నించిన కార్యక్రమాలు విజయవంతమవుతాయి. అనారోగ్య సమస్యల నుండి విముక్తి లభిస్తుంది. ధనధాన్య వస్త్రలాభం. దగ్గరి బంధువులతో కలిసి విందువినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.



**మిథునం: మృగశిర 3, 4 పా॥ ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా॥** (కా, కీ, కూ, ఖాం, జా, చా, కే, కో, హా)

స్థిరచరాస్తులు అమ్మే ప్రయత్నాలు చేస్తారు. వృత్తిల క్రిందిస్థాయి వ్యక్తుల నుండి మాట పడవలసి వస్తుంది. మీ ఆత్మీయులలో ఒకరు ఆపదలో చిక్కుకుంటారు. ఆస్తుల విషయంలో బంధువులతో చికాకులు ఏర్పడతాయి. స్త్రీలు అనారోగ్యంతో బాధపడవలసి వస్తుంది.



**కర్కాటకం: పునర్వసు 4 పా॥ పుష్యమి, ఆశ్లేష** (హీ, హూ, హే, హో, డా, డీ, డూ, డే, డో)

దూరప్రాంతాలకు బదిలీలు జరుగును. వ్యవసాయదారులు అధిక పెట్టుబడులు పెట్టినప్పటికీ తగిన ఫలితం పొందకపోవచ్చును. పిల్లల నడవడికను గమనించవలసి ఉంటుంది. ప్రేమపేరుతో మోసపోయేవారికి అవకాశం ఉన్నది. ఇష్టమైన వస్తు ప్రాప్తి.



**సింహం: మఖ, పుబ్బ, ఉత్తర 1 పా॥** (మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే)

కుటుంబ విషయాల్లో శ్రద్ధ పెట్టలేకపోతారు. దేవాలయాలు, ఆశ్రమాల అభివృద్ధికి మీవంతు కృషి, సహాయం చేస్తారు. భూమికి సంబంధించిన గొడవల వలన బంధువులతో విరోధం వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రోత్సాహంగా వుంటుంది.



**కన్య: ఉత్తర 2, 3, 4 పా॥, హస్త చిత్త 1, 2 పా॥** (టో, పా, పీ, పూ, షా, ణా, ఠా, పే, పో)

పొదుపు చేసిన ధనం ఖర్చు చేయవలసి వస్తుంది. కోర్టు సమస్యలు ఎక్కువ అవుతాయి. న్యాయవాదులకు ఫీజు చెల్లిస్తారు. జ్యోతిష్యులను, గురువులను కలుసుకొని వారి సూచనలు పాటిస్తారు. చర్మ, అజీర్ణ సంబంధ వ్యాధులు బాధిస్తాయి. స్త్రీల నుండి సహాయం లభిస్తుంది.



**తుల: చిత్త 3, 4 పా॥ స్వాతి, విశాఖ 1, 2, 3 పా॥** (రా, రీ, రూ, రే, రో, తా, తీ, తూ, తే)

ప్రవర్తనలో మార్పు వస్తుంది. మత్తు పదార్థాలు, వ్యసనాలపై ఆసక్తి పెరుగుతుంది. బంధువులను పరుష పదజాలంతో నిందిస్తారు. చర్మ సంబంధ వ్యాధులు బాధిస్తాయి. నూతన వ్యాపారాలు ప్రారంభించాలనే ఆలోచన ధనం సరిపోక వాయిదా పడుతుంది.



**వృశ్చికం: విశాఖ 4 పా॥, అనురాధ, జ్యేష్ట** (తో, నా, నీ, నూ, నే, నో, యా, యీ, యూ)

స్నేహితులతో మనఃస్పర్థలు వస్తాయి. శరీరం గాయాలకు గురవుతుంది. అపరేషన్లు జరగవచ్చు. ప్రభుత్వం వారికి చెల్లించాల్సిన ధనం చెల్లిస్తారు. స్థిరాస్తులపై పెట్టుబడి పెడతారు. గృహావసరాలకు కావలసిన వస్తువులు సమకూర్చుకుంటారు.



**ధనుస్సు: మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా॥** (యే, యో, బా, బీ, భూ, ధా, భా, ఢా, బే)

వృత్తిలో గౌరవం, గుర్తింపు పెరుగుతాయి. అదనపు ఆదాయం కోసం ప్రయత్నం చేస్తారు. రాజకీయ నాయకులకు ప్రజల నుండి మద్దతు లభిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించే ప్రయత్నాలు చేస్తారు.



**మకరం: ఉత్తరాషాఢ 2, 3, 4 పా॥, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా॥** (బో, జా, జీ, జూ, జో, ఖా, గా, గీ)

ఇతరుల సమస్యలు పరిష్కరించబోయి మీరు సమస్యల్లో ఇరుక్కుంటారు. మీ కుటుంబంలో ఒకరికి ఆకస్మిక ప్రమాదం జరుగుతుంది. స్థిరాస్తులకు సంబంధించి బంధువులతో గొడవలు జరుగుతాయి. అనవసర ఆవేశాలకు లోనుకాకుండా జాగ్రత్తగా ఉండండి. ఇతరుల గొడవలలో తలదూర్చవద్దు.



**కుంభం: ధనిష్ఠ 3, 4 పా॥ శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా॥** (గూ, గే, గో, సా, సీ, సూ, సే, సో, దా)

ఇతరుల విషయాల్లో అతిగా జోక్యం చేసుకోవడం వలన అవమానాలు పొందుతారు. వృత్తివ్యాపారాల్లో స్వల్ప మార్పులు ఉంటాయి. దూరపు బంధువుల నుండి ముఖ్యమైన సమాచారం అందుతుంది. ఆర్థిక వ్యవహారాలు లాభసాటిగా సాగుతాయి.



**మీనం: పూర్వాభాద్ర 4 పా॥, ఉత్తరాభాద్ర, రేవతి** (దీ, దూ, శ్యాం, ఝా, థా, దే, దో, చా, చీ)

సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆరోగ్యవ విషయంలో జాగ్రత్త అవసరం. చర్చాగోష్ఠులలో పాల్గొంటారు. భాగస్తులతో విభేదాలు, భార్యకు అనారోగ్య సమస్యలు కలుగుతాయి. ఆధ్యాత్మిక చింతన, దైవభక్తి పెరుగుతాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది.